మార్చి 7న భూపాలపల్లి పురపాలక వైస్ చైర్మన్ ఎన్నిక

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 28 : భూపాలపల్లి పురపాలక వైస్ చైర్మన్ ఎన్నిక మార్చి 7న నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. వైస్ చైర్మన్ కొత్త హరిబాబు డిసెంబర్‌లో రాజీనామా చేశారు. వైస్ చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి ఇరు పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈసీ ఈనెల 13న వైస్ చైర్మన్ ఎన్నిక చేపట్టాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రాను ఆదేశించినట్లు సమాచారం. మున్సిపాలిటీ ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వైస్ చైర్మన్ ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. తనకు అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున ఈనెల 13న నిర్వహించాల్సిన ఎన్నికను వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్‌ను కోరినట్లు సమాచారం. ఎమ్మెల్యే వినతి మేరకు 13న కాకుండా మార్చి 7న నిర్వహించాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు తెలుస్తోంది. దీంతో మార్చి 7న భూపాలపల్లి మున్సిపాలిటీ వైస్ ఎన్నిక నిర్వహించే అవకాశం ఉంది.

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

జడ్పీ సీఈవో విజయలక్ష్మి

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో విజయలక్ష్మి

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 28 : జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జడ్పీ సీఈవో విజయలక్ష్మి సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో నూతన ఓటరు నమోదు ప్రక్రియపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఓటుహక్కు ప్రాముఖ్యతను తెలియజేయడంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలన్నారు. 1 జనవరి 2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఫారం 6 ద్వారా ఓటు హక్కు పొందాలని సీఈవో సూచించారు. ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి అవినాశ్, సెక్టోరియల్ అధికారి కిషన్‌రావు, భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

జాతీయ ఆరోగ్య మిషన్‌లో ఉద్యోగావకాశాలు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 28 : జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమ నిర్వహణకు ఖాళీగా ఉన్న 27 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఎంహెచ్‌వో మధుసూదన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రిఫ్రిజిరేటర్ మెకానిక్ 1, పీడియాట్రిషన్ 1, వీసీసీఎం 1, ఎంఎల్‌హెచ్‌పీ 6, స్టాఫ్ నర్సు 14, ఎస్‌టీఎస్ 1, అకౌంటెంట్ 1, పారమాసిట్ 1, ఫిజీషియన్ 1 పోస్టులను కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు మార్చి 4న సాయంత్రం 5 గంటలలోపు డీఎంహెచ్‌వో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు https://bhoopalapally.telangana. gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

ములుగులో..

ములుగు రూరల్ : వైద్య ఆరోగ్య శాఖలోని నేషనల్ హెల్త్ మిషన్ విభాగంలో ఖాళీగా ఉన్న 46 ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 27 స్టాఫ్ నర్సులతో పాటు ఐదుగురు వైద్యాధికారులు, ఎనిమిది మంది ఎంఎల్‌హెచ్‌పీలతో పాటు మరో ఐదు ఉద్యోగాలకు అభ్యర్థులు వచ్చే నెల 4న సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు 9676614140ను సంప్రదించాలని ఆయన సూచించారు.

కాళేశ్వరం ఇన్‌చార్జి ఈవో బాధ్యతల స్వీకరణ

కాళేశ్వరం, ఫిబ్రవరి 28 : కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి ఆలయ ఇన్‌చార్జి కార్యనిర్వహణాధికారి (ఈవో)గా మారుతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఆలయ ఈవో మహేశ్ సెలవుపై వెళ్లగా సిరిసిల్ల జిల్లా లోని ధర్మశాల ఈవో మారుతిని ఇన్‌చార్జిగా నియమించగా ఆయన విధుల్లో చేరారు.

భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

ములుగులోని పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్

ఇంటర్ పరీక్షలు షురూ

- మొదటి రోజు ప్రశాంతం
- భూపాలపల్లి జిల్లాలో 97 మంది..
  ములుగులో 203 మంది గైర్హాజరు

భూపాలపల్లి రూరల్/ములుగు రూరల్, ఫిబ్రవరి 28 : ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఫస్టియర్ జనరల్, వొకేషనల్ విభాగాల విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదన్న నిబంధన మేరకు విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1848 మంది విద్యార్థులను కేటాయించగా 1751 మంది పరీక్ష రాయగా, 97 మంది గైర్హాజరైనట్లు ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కే దేవరాజం తెలిపారు. అలాగే ములుగు జిల్లాలోని 10 పరీక్షా కేంద్రాల్లో 2004 మంది విద్యార్థులకు 1871 మంది హాజరైనట్లు నోడల్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా, అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ జిల్లా కేంద్రంతో పాటు బండారుపల్లి మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

రాజీ మార్గంతో కేసులు పరిష్కరించుకోవాలి

జిల్లా జడ్జి లలితా శివజ్యోతి

ములుగు రూరల్, ఫిబ్రవరి 28 : వచ్చే నెల 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకునేలా చూడాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పీవీపీ లలితా శివజ్యోతి సూచించారు. బుధవారం కోర్టు ప్రాంగణంలో ములుగు బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల సూచనల మేరకు లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సలహాలు, సూచనల కోసం న్యాయ సేవాధికార సంస్థను కక్షిదారులు ఆశ్రయించవచ్చన్నారు. బార్ అసోసియేషన్ మెంబర్లు, పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సహకరించాలన్నారు. సమావేశంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టీ మాధవి, జూనియర్ సివిల్ జడ్జి డీ రామ్మోహన్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ వేణుగోపాలాచారి, జనరల్ సెక్రటరీ మేకల మహేందర్, న్యాయవాదులు వినయ్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, భిక్షపతి, సునీల్‌కుమార్, శ్యాంప్రసాద్, స్వామిదాస్, రామ్‌సింగ్, రాజ్‌కుమార్, రవీందర్, డీఎస్పీ సుభాష్‌బాబు, సీఐ రంజిత్‌కుమార్, ఎస్సై వెంకటేశ్వర్, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి లలితా శివజ్యోతి

స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 28 : మైనారిటీ విద్యార్థుల నుంచి చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి టీ శైలజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశీ యూనివర్సిటీలో పీజీ విద్య కోసం www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా మార్చి 20 వరకు దరఖాస్తు చేసుకోవాలని, ఉపకార వేతనాన్ని అందజేస్తామని తెలిపారు.

జాబ్ మేళాలను వినియోగించుకోవాలి

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 28 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగులు జాబ్‌మేళాలను వినియోగించుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశం పొందాలని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి అరూరి శ్యామల అన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలో 20 మందికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు బుధవారం సుభాష్ కాలనీలోని పాత ప్రగతి భవనన్‌లో జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ జిల్లాలోని యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ మేళాను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

బియ్యం పట్టివేత

టేకుమట్ల, ఫిబ్రవరి 28 : మండలంలోని రామకృష్ణాపూర్(వీ) గ్రామంలో 3 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. పెద్దపల్లి జిల్లా మార్కండేయకాలనీకి చెందిన చింతల అర్జున్ లబ్ధిదారుల నుంచి రేషన్ బియ్యం తక్కువ ధరకు కొని ట్రాలీలో తరలిస్తుండగా హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, మహేందర్ పట్టుకున్నారు. ఈ మేరకు అర్జున్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

అర్హులందరికీ జీరో బిల్

ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మల్సూర్

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 28 : భూపాలపల్లి జిల్లాలో తెల్ల రేషన్ కార్డు ఉండి గృహజ్యోతి పథకానికి అర్హులైన విద్యుత్ వినియోదారులకు మార్చి నుంచి జీరో బిల్ ఇస్తామని ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ బీ మల్సూర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులు దరఖాస్తు చేసుకోకున్నా, అర్జీల్లో ఏవైనా సవరణలుండి లబ్ధిపొందకపోయినా వారి పరిధిలోని ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో విద్యు త్ కనెక్షన్ నంబర్, ఆధార్, రేషన్ కార్డును అందజేయాలన్నారు. ఒకవేళ వినియోగదారుల దరఖాస్తు పెండింగ్‌లో ఉంటే దాని పరిశీలన పూర్తయ్యేంత వరకు విద్యుత్ సిబ్బంది బిల్ వసూలు చేయరని తెలిపారు.

క్రీడా సామగ్రి అందజేత

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 28 : మండలంలోని గుడాడ్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆర్‌డీటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సమకూర్చిన డెస్క్ టేబుల్స్, క్రీడా సామగ్రిని జడ్పీ వైస్ చైర్‌పర్సన్ కల్లెపు శోభా రఘుపతిరావు బుధవారం అందజేశారు. స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బ్లెస్సన్, గుడాడుపల్లి మాజీ సర్పంచ్‌లు ఉడుత ఐలయ్య, లక్ష్మి, సీడీపీవో అపంతిక, ఉపాధ్యాయులు అక్రమ్ అలీ ఖాన్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

డీఎంహెచ్‌వో మధుసూదన్

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో మధుసూదన్

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 28 : మార్చి 3న నిర్వహించనున్న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ కోరారు. బుధవారం కలెక్టరేట్‌లో విద్య, వైద్య, సంక్షేమ శాఖల అధికారులతో పల్స్ పోలియోపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. జిల్లాలో దాదాపు 34,728 మందిని గుర్తించామని, జిల్లా వ్యాప్తంగా 321 కేంద్రాలు, 18 మొబైల్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏదైనా కారణాలతో మిగిలి పోయిన చిన్నారులకు మరుసటి రోజు ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేయాలని డీఎంహెచ్‌వో ఆదేశించారు. సమావేశంలో సీహెచ్‌సీ ప్రోగ్రాం అధికారి అన్వేషిని, పీవోఎంసీహెచ్ శ్రీదేవి పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేయించాలి

మహదేవపూర్ : అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేండ్లలోపు చిన్నారుల వరకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ బన్సోడ రాణీబాయి అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వైద్యారోగ్య, ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో మండల టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 3 నుంచి మూడు రోజుల పాటు పల్స్ పోలియో క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ప్రసాద్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సుశ్మిత, హెల్త్ సూపర్‌వైజర్ రాజారమణయ్య, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు నాగరాణి, రమాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక వాహనాల పట్టివేత

చిట్యాల, ఫిబ్రవరి 28 : ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లు, టిప్పర్, లారీని పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై-2 ఎండీ షాఖాన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కాలపల్లి మానేరు వాగు నుంచి, టేకుమట్ల మండలంలోని చలివాగు నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సీఐ వేణుచందర్ పర్యవేక్షణలో కైలాపూర్ క్రాస్, జడలపేట క్రాస్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న 9 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్లు రామన్నగూడేనికి చెందిన బానోత్ వీరు, గుగులోత్ సమ్మయ్య, రేగొండకు చెందిన పట్టెం కోటి లింగం, బండి శ్రీనివాస్, దమ్మన్నపేటకు చెందిన గంజి రజినీకాంత్, నవాబుపేటకు చెందిన సాద రాజు, చిట్యాలకు చెందిన దేవ సతీశ్, టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన బండెల శివ, బండెల నర్సయ్య, బండెల రమేశ్, బండ శ్రీకాంత్, గోపాలపూర్‌కు చెందిన కొడారి శివకుమార్, పెరుమాండ్ల క్రాంతి, చైన్‌పాకకు చెందిన టిప్పర్ డ్రైవర్ చెన్న వేని మల్లేశ్, యజమాని సూర తిరుపతి, టేకుమట్టకు చెందిన లారీ డ్రైవర్ కం ఓనర్ దుడ్డేటి శంకర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

హాస్టల్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి

- పెండింగ్ వేతనాలు చెల్లించాలి
- డీడీకి సమ్మె నోటీసు అందజేత

ఏటూరునాగారం, ఫిబ్రవరి 28 : గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పనిచేస్తున్న వర్కర్లను పర్మినెంట్ చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ బుధవారం గిరిజన సంక్షేమశాఖ డీడీ పోచంకు సమ్మె నోటీసును అందించారు. ఈ మేరకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ హాస్టల్స్ వర్కర్లకు 18 నెలలు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, నెలకు కనీసం రూ. 26 వేలు అందజేయాలని, తమ డిమాండ్లను నెరవేర్చుకుంటే సమ్మె చేస్తామన్నారు. 35 ఏళ్లుగా దినసరి వేతన వర్కర్లుగా పచేస్తున్న 3,070 మందిని ఔట్ సోర్సింగ్ కిందికి మార్చి వేతనాలు తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడే నాటికి ఐదేళ్ల అనుభవం ఉన్న వారందరినీ రెగ్యులర్ చేయాలని, ఔట్ సోర్సింగ్ వర్కర్లకు రూ. 15,600 చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వర్కర్లు బడే సులోచన, కమల, శాంతమ్మ, సంతోష, రమణమ్మ, సమ్మయ్య, నారాయణ, సూర్యతేజర అంకుశ, సమ్మక్క, సారక్క తదితరులు పాల్గొన్నారు.

డీడీ పోచంకు నోటీసు అందిస్తున్న నాయకులు, వర్కర్లు

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

నమస్తే నెట్‌వర్క్ : జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. పలు కళాశాలలు, పాఠశాలల్లో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మానవాళి మనుగడకు సైన్స్ కీలకమని, మూఢ నమ్మకాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం తేవాలని అన్నారు. ఇందులో భాగంగా ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర అధ్యాపకురాలు కే రజినీలత ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పు మల్లేశంతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు. ములుగు మండలం అబ్బాపురం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కందాల రామయ్య పాల్గొన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిన్న, వైస్ ప్రిన్సిపాల్ ఎం రవీందర్ తదితరులు పాల్గొన్నారు. మంగపేట మండల కేంద్రంలోని కస్తూర్భా పాఠశాలలో జరిగిన వేడుకల్లో డీఈవో పాణిని పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలం పస్రా ప్రభుత్వ పాఠశాలలో జరిగిన వేడుకల్లో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, ఏఎంవో బద్దం సుదర్శన్‌రెడ్డి, సెక్టోరియల్ అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని వేదవ్యాస పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్‌ఎం పోశాల వీరమల్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకుడు వేముల రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ జున్ను విజయ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు. కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూలులో నిర్వహించిన సైన్స్ ఎక్స్ పో-2024 ఆకట్టుకున్నది. పాఠశాల చైర్మన్ కరుణాకర్‌రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, డైరెక్టర్ కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు. గణపురం మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో నిర్వహించి వేడుకల్లో కర స్పాండెంట్ గ్యాదంగి సతీశ్‌కుమార్, డైరెక్టర్లు తిరుపతి, రమాదేవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాటారం : సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

వైటీసీని సందర్శించిన మంత్రి సీతక్క

ములుగు రూరల్, ఫిబ్రవరి 28 : ములుగు మండలం జాకారంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్(వైటీసీ)ను బుధవారం సాయంత్రం మంత్రి సీతక్క సందర్శించారు. త్వరలో ములుగులో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే గిరిజన యూనివర్సిటీ తాత్కాలిక తరగతుల నిర్వహణ కోసం వైటీసీని పరిశీలించినట్లు మంత్రి తెలిపారు. కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. మంత్రి వెంట కలెక్టర్ ఇలా త్రిపాఠి, పంచాయతీరాజ్ అధికారులున్నారు.

వైటీసీ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

వెంకటాపురం (నూగూరు) : రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ● పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వెంకటాపురం (నూగూరు), ఫిబ్రవరి 28 : ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయమని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం ఆయన మండలంలోని ఎదిర, సూరవీడు, మొరివానిగూడెం, పాత్రాపురం, ఉప్పేడు వీరాపురం, వీఆర్‌కే పురం పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన రూ. 1.10 కోట్ల విలువైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, ఎంపీపీ చెరుకూరి సతీశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంపా రాంబాబు, సీనియర్ నాయకులు నర్సింహమూర్తి, అరికెల తిరుపతిరావు, నవాబ్, వేల్పూరి లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి పిల్లా రిసెట్టి మురళి, అధికార ప్రతినిధి డర్రా దామోదర్, శివాజీయాదవ్, ముడుంబా శ్రీను, గడ్డం వివేక్, సర్పంచ్‌లు పూజారి ఆదిలక్ష్మి, సూరిబాబు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి కృషి

వాజేడు : మండలంలోని ఘణపురం కాలనీ పాఠశాల భవనంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించిన ఎమ్మెల్యే, ఎన్ఆర్ఈజీఎస్ కోటా నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్‌లు పూసం నరేశ్‌కుమార్, జెజ్జిరి మేనక, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గణపసముద్రంను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్

గణపురం, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువును బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పరిశీలించారు. చెరువు కట్ట అభివృద్ధికి, సుందరీకరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్ అవినాష్, ఎంపీడీవో భాస్కర్, పంచాయతీ కార్యదర్శి విజేందర్ తదితరులున్నారు.

నర్సరీల పరిశీలన

వెంకటాపూర్, ఫిబ్రవరి 28 : మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, నల్లగుంట, లక్ష్మీదేవిపేట గ్రామాల్లోని నర్సరీలను డీఆర్డీవో శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్నందున షేడ్ నెట్లు ఏర్పాటు చేయాలన్నారు. క్రమం తప్పకుండా నీరందించాలని, ఎప్పటికప్పుడు కలుపు మొక్కలు తీసేయాలని సూచించారు. ఏపీడీ వెంకటనారాయణ, ప్లాంటేషన్ మేనేజర్ కిషోర్, ఏపీవో సునీత, ఈసీ సురేశ్, టెక్నికల్ అసిస్టెంట్స్ కుమార స్వామి, సురేశ్, ఎఫ్ఏలు రామాచారి, రాధిక, సారంగపాణి తదితరులున్నారు.

గిరిజన సంక్షేమ శాఖ ఈఈ హేమలత బదిలీ

ఏటూరునాగారం, ఫిబ్రవరి 28 : ఐటీడీఏలోని గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ విభాగంలో ఇన్‌చార్జి ఈఈగా పనిచేస్తున్న హేమలత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ సబ్ డివిజన్‌కు బదిలీ కాగా, ఇక్కడ ఎవరినీ నియమించలేదు. కాగా, పాల్వంచ సబ్ డివిజన్ పరిధిలో డీఈఈగా పనిచేస్తున్న రాములును ఏటూరునాగారం సబ్‌డివిజన్-2 డీఈఈగా బదిలీ చేశారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలి

జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి తిరుపతి ● కేజీబీవీ విద్యార్థులకు పలు పోటీలు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 28 : ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు అధికారి తిరుపతి అన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా బుధవారం భూపాలపల్లి పట్టణంలోని జంగేడు కేజీబీవీలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తిరుపతి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేటా ఆర్బీఐ ద్వారా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పొదుపు పథకాలు, డిజిటల్ లావాదేవీలు, సైబర్ క్రైం నేరాలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు తిరుపతి సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఏవో వసంతలక్ష్మి, ఎల్ఎఫ్‌సీ కౌన్సిలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక డంప్ సీజ్

టేకుమట్ల, ఫిబ్రవరి 28 : మండలంలోని వెల్లంపల్లి శివారు సబ్‌స్టేషన్ సమీపంలో అక్రమంగా నిల్వ చేసిన 15 ట్రాక్టర్ల ఇసుక డంప్‌ను తహసీల్దార్ విజయలక్ష్మి ఆదేశాల మేరకు ఆర్ఐ సంతోష్ బుధవారం సీజ్ చేశారు. ఇసుకను పట్టణాలకు తరలించేందుకు ఎంపేడు మానేరు వాగు నుంచి మంగళవారం రాత్రి కొందరు అక్రమంగా డంప్ చేసినట్లు వచ్చిన సమాచారం మేరకు ఆర్ఐ ఘటనా స్థలికి వెళ్లి పరిశీలించారు. సీజ్ చేసిన ఇసుకను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టెండర్ ద్వారా విక్రయించనున్నట్లు ఆర్ఐ తెలిపారు.

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న పంచాయతీ ఉద్యోగులు

ఏటూరునాగారం, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలోని ఆకులవారిఘనపూర్ పరిధి 12వ వార్డులో మట్టి రోడ్డు స్థలంలో జరుగుతున్న అక్రమ ని